పంచాయతీ నిధులు దారి మళ్లించడం దారుణం

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిన రు.8,660కోట్లు పంచాయతీ నిధులు వెంటనే పంచాయతీలకు తిరిగి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సర్పంచులు, ఎంపిటిసిలకు రూ.15వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, విద్యుత్ బిల్లులు, సర్పంచ్‌ల చేత కట్టించడం కాకుండా గతంలో లాగే రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని కోరారు.

భూసేకరణను వేగవంతం చేయండి

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం, చిత్తూరు అర్బన్: కేంద్ర రంగ సంస్థ అయిన డీఆర్డీఓకు భూసేకరణ పూర్తిచేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అన్నారు. బుధవారం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఇతర అధికారులతో కలిసి చిత్తూరు - తర్చూరు రహదారిపై జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రేణుకను ఈ జాతీయ రహదారి నుంచి డిఆర్‌డిఓకు, పుల్లూరు నుంచి మరో రహదారి డిఆర్‌డిఓకు కావాల్సిన స్థలంను వెంటనే సేకరించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేసి అప్పగిస్తే వారు రోడ్లు ఏఅర్పటు చేయడానికి అనువుగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా జాతీయ రహదారికి సంబంధించి కనెక్టివిటీ ఉంటుందన్నారు. అలాగే రోడ్లు భవనాల శాఖ అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖాధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు కనెక్టివిటీ ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ దయానందం, జాతీయ రహదారుల పీడీ ప్రశాంత్ డీఆర్డీఓ ప్రాజెక్టు మేనేజర్, అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరు- తర్చూరు ఎక్స్ప్రెస్ హైవే భూసేకరణను పరిశీలిస్తున్న కలెక్టర్

షుగర్ ఫ్యాక్టరీని పరిశీలించిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ శ్రీరంగరాజపురం మండలంలోని నలివేడు వద్ద గల ఎస్ఎన్‌జే షుగర్ ఫ్యాక్టరీని బుధవారం పరిశీలించారు. ఫ్యాక్టరీ ఇంచార్జ్ సదాశివం కలెక్టర్, జెసిని ఆహ్వానించి ఫ్యాక్టరీ పరిస్థితిని వివరించారు. మొత్తం జిల్లాలో 20వేల మందికి పైగా రైతులు ఈ ఫ్యాక్టరీ మీద ఆధారపడి ఉన్నారని, రోజు వారి 4000 టన్నులకు పైగా క్రషింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రతి ఏడాది తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నులకు పైగా చెరుకు క్రషింగ్ చేయబడుతుందని తద్వారా 500 మందికి పైగా ట్రాన్స్పోర్టర్లు లబ్ధి పొందుతున్నారని, పరోక్షంగా వారి కుటుంబాలు లబ్ధి చెందుతున్నాయని వివరించారు. ప్రతిఏడాది సెప్టెంబర్ నెలలో క్రషింగ్ మొదలవుతుందని మేనెల వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రధానంగా చెరకు నింద్ర, పిచ్చాటూరు, శ్రీరంగరాజపురం, పుత్తూరు, నగిరి, మండలాల నుంచి ఎక్కువగా వస్తుందని దీంతోపాటు ఫ్యాక్టరీకి అనుబంధంగా కో జనరేషన్, మొలాసిస్ యూనిట్లు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో వివిధ విభాగాలను, చెరకు నుంచి షుగర్ ఉత్పత్తి అయ్యే విధానం పరిశీలించారు. అనంతరం ఫ్యాక్టరీలో షుగర్ ద్వారా తయారయ్యే వివిధ రకాల బ్రాండ్లను పరిశీలించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కేన్ ఇన్స్పెక్టర్ జాన్ విక్టర్, తహశీల్దార్ షబ్బీర్ బాష తదితరులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీని పరిశీలించిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్

చంద్రబాబు పర్యటనలో ఉద్రిక్తత

నేతలను అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు

టిడిపి నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి- శాంతిపురం: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. చిత్తూరు జిల్లా పోలీసులు ఆయన పర్యటనకు అనుమతులు లేవంటూ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా 40సంవత్సరాలుగా తన సొంత ఇంటికి వచ్చి వెళుతున్నానని అలాంటిది జగన్ ప్రభుత్వం ఇప్పుడు తనకు నోటీసులు ఇచ్చి తన నియోజకవర్గ ప్రజలతో కలవకుండా చేయడానికి కుట్రలు పన్నుతోందన్నారు. ప్రభుత్వ చీకటి జీవోలతో తన ప్రయాణాన్ని ఆపలేరని అన్నారు. తాను ప్రజలతో మమేకమవడానికి వెళ్తుంటే దుష్ట రాజకీయాలతో తన నియోజకవర్గ ప్రజలను తనకు దూరం చేయాలని ఇలాంటి జీవోల ద్వారా బెదిరిస్తే బెదిరే వాడిని కాదని హెచ్చరించారు. ఈ పర్యటనలో తెలుగుదేశం పార్టీ నేతలను పోలీసులు అడుగడుగున అడ్డుకున్నారు. పలుచోట్ల ఆ పార్టీ కార్యకర్తలు నేతలపై లాఠీచార్జి చేశారు దీంతో పలువురికి గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా తెలుగుదేశం పార్టీ నేతల వాహనాలను అడ్డుకున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించడంతో వారు లాఠీలకు పనిచెప్పారు. కుప్పం పర్యటనకు విచ్చేసిన చంద్రబాబుకు మండల సరిహద్దు కేంద్రమైన కర్ణాటక ప్రాంతంలో నీలగిరి పల్లి వద్ద ఆ పార్టీ నేతలు కార్యకర్తలు భారీ జన సందోహం మధ్య ఆయనకు ఘన స్వాగతం పలికారు. అలాగే మండల పరిధిలోని 121 పెద్దూరు గ్రామంలో ఆయన రాష్ట్రానికి ఇదే మీ కర్మ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 121 పెద్దూరు పంచాయతీ పరిధిలో 140ఎకరాల అసైన్డ్ భూమిని తమ ప్రభుత్వం వస్తే పట్టాలు మంజూరు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. మండల పరిధిలో జరిగే ఈ ప్రతి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే వినతులను తాము రికార్డ్ చేస్తామని, ప్రతి సమస్యను తీర్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. 121 పెద్దూరు గ్రామంలో చంద్రబాబు మాట్లాడుతుండగా కార్యకర్తలు పోలీసులపై జులుం ప్రదర్శించడంతో వారిని వారించి తమ కోపం ప్రభుత్వంపైనే గాని పోలీసులపై కాదని అన్నారు. పోలీసులపై దురుసుగా ప్రవర్తించవద్దని కార్యకర్తలకు చెప్పారు. చంద్రబాబును కుప్పం నియోజకవర్గ నేతలు తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు ఆయనకు మంగళ హారతులు ఇచ్చి కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో స్వాగతం పలికారు. పలువురు కార్యకర్తలు నేతలు క్రేన్ ద్వారా ఏర్పాటుచేసిన భారీ గజమాలతో చంద్రబాబును సత్కరించారు.

ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకులు

ఇంటింటికీ కుళాయి ద్వారా నీరు అందిస్తున్నాం : మంత్రి పెద్దిరెడ్డి

మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ప్రజాశక్తి- సోమల: సోమల మండలంలో తొలిరోజు పల్లెబాట కార్యక్రమం 81 చిన్న ఉప్పరపల్లి, నంజంపేట, ఎస్.నడింపల్లి, సోమల పంచాయతీలలో రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. మొత్తం 41 గ్రామాలలో పల్లె బాట సాగింది. రూ.8.5 లక్షలతో నిర్మించిన సవరం వారి పల్లె, 81- చిన్న ఉప్పర పల్లి లో అంగన్వాడీ కేంద్రాలను, రూ.5లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్లను పొదలకుంట్లపల్లి, దిడ్డివారి పల్లిలో రూ. 21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను ఎస్. నండింపల్లి, దిడ్డివారిపల్లెలో రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.60లక్షలతో నిర్మించిన మీటింగ్ హాల్ మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన తోడ్పాటునందిస్తున్నారని, పేదరికాన్ని కొలమానంగా తీసుకొని పేదలందరికీ నవరత్నాల పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో కూడా రాష్ట్ర ఆదాయం తగ్గినా పథకాలను అమలు చేశారని, ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా పాలన సాగుతున్నదని అన్నారు. వైద్యసేవలు అందించేందుకు అన్ని ఆసుపత్రుల్లో మౌలిక వసతులను కల్పిస్తూ, ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. నాడు- నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చి మెరుగైన విద్యాబోధన చేసేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నారన్నారు. విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో రాణించేందుకు అవసరమైన ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టారని అన్నారు. వీటితోపాటు విద్యాభివద్ధికి అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, వసతి దీవెన, విద్యాదీవెన ఇలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈప్రాంతంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని చెరువులకు నీరు నింపేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవులపల్లి రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నారని, ఇది రైతులందరికీ ఎంతో సంతోషదాయక విషయమని అన్నారు. ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్‌ట్యాంకులు నిర్మిస్తూ ఇంటింటికీ కొళాయి ద్వారా సురక్షితమైన నీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. మంత్రి రాక సందర్భంగా ప్రతి గ్రామంలో మహిళలు మంగళహారతులతో స్వాగతాలు పలికారు. పలుచోట్ల ఏర్పాటు చేసిన బహిరంగ సభలలో ఆయన మాట్లాడారు. పెంచిన పింఛన్ మొత్తాన్ని పలువురు వద్ధులకు పంపిణీ చేశారు. జెడ్పి సీఈవో ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ ఈశ్వరయ్య, తహశీల్దారు శ్యాం ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ నాగరాజు, నాయకులు పెద్దిరెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

కాణిపాకంకు ఆరు వరుసల రోడ్డు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వివిధ ప్రాంతాల నుంచి కాణిపాకంకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ఆరు వరసల రహదారి నుండి రహదారిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ చిత్తూరు -నాయుడుపేట 6 వరసల రహదారి నుంచి కాణిపాకంకు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని పలువురి నుంచి విజ్ఞప్తి రావడంతో ఆప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ రహదారిని నత్తపుచేను వద్ద పరిశీలించి నూతన రహదారి ఏర్పాటుకు సంబంధించి నేరుగా వుండాలని వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రముఖ పుణ్యక్షేత్రంగా కాణిపాకం ఉన్నందున వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూడాల్సిన అవసరం వుందన్నారు. అంచనాలకు సంభందించి రాష్ట్ర రవాణా కార్యదర్శితో మాట్లాడి అనుమతి తీసుకొని రావడం జరుగుతుందని అన్నారు. ఆర్‌డిఓ రేణుక, కాణిపాకం ఆలయ ఈఓ వెంకటేష్, ఈఈ వెంకట నారాయణ పాల్గొన్నారు.

ఓట్లను డబ్బుకు అమ్ముకోకండి

పేదలను ధనికులు చేయడమే సీఎం లక్ష్యం : డిప్యూటీ సిఎం

కార్వేటినగరంలో డిప్యూటి సిఎం

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాష్ట్రంలోని పేదలను ధనవంతులుగా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికలు పేదలకు ధనికల మధ్యే జరుగుతుందని, టీడీపీ మోసాలకు ఓట్లను అమ్ముకోవద్దని అన్నారు. ప్రజలకు 'పూలబాట వేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని, ప్రజలకు నరకాన్ని చూపించే ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వమని గుర్తుచేశారు. చంద్రబాబు నిత్యం పదవి కోసమే పోరాటం చేస్తూ నమ్మిన ప్రజలను మోసం చేయడమే అంజెండాగా చేసుకున్నాడని అన్నారు. బాబుకు దమ్ము ధైర్యం ఉంటే జగనన్న ప్రకటించిన సంక్షేమాలను రద్దు చేసారని చెప్పి ఎన్నికల్లోకి రావాలని సవాల్ విసిరారు. జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్న సంక్షేమాల వైపే యావత్ భారతదేశం మన రాష్ట్రం వైపే చూస్తుందని గుర్తు చేశారు. విద్యాభివద్ధితోనే రాష్ట్రం అభివద్ధి చెందుతుందని ఉద్యేశంతో ప్రభుత్వ బడులను అభివద్ధి చేసి వారికి అమ్మఒడి నుంచి విదేశీ విద్యాకానుకల వరకు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ల కోసం కార్యాలయాల వద్ద వద్ధులకు తప్పేదికాదని, జగనన్న ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వాలంటరీ వ్యవస్థతో గుమ్మం వద్దకే పింఛన్లు అందిస్తూ అవ్వతాతలకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. జగనన్న ప్రభుత్వం పేదల కోసం పోరాటం చేస్తుందని, చంద్రబాబు కోటీశ్వర్ల కోసం పనిచేసిందని దుయ్యబట్టారు. రాన్నున్న ఎన్నికల్లో టీడీపీ నాయకులపై ప్రజలే తిరుగుబాటు చేయడం తప్పదని హెచ్చరించారు. అనంతరం మండలంలో నూతనంగా, 259 మందికి నూతన పింఛన్లను అందించారు. అక్రమ మద్యం అమ్మకాలు చేయడం నేరమని ఏఈఎస్ మధుమోహన్ రావు అన్నారు. కార్వేటినగరం పెద్దదళతవాడలో అక్రమ మద్యం అమ్మకాలు చేస్తూ పరివర్తనలో భాగంగా మానుకున్న 83 కుటుంబాలకు రూ.41 లక్ష 25 వేల చెక్కును మంత్రి ద్వారా అందించారు. అనంతరం జగనన్న చిత్రపటానికి లబ్దిదారులు పాలాభిషేకం చేశారు. అలాగే మంత్రి చేతుల మీదుగా పెంచిన నూతన పింఛన్ ను పంపిణీ చేశారు. డీఆర్ డీఏ పీడీ తులసి, జిల్లా ప్రధానకార్యదర్శి బాలాజీ, పట్నం ప్రభాకరెడ్డి, ధనంజయరెడ్డి, మోహనమురళీ, తహశీల్దార్ అమర్నాథ్, పద్మనాభశెట్టి, చందరాజు, పురందర్, విశ్వనాథరెడ్డి. గోపినార్, పలువురు ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

పాలసముద్రం: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా ప్రతిఇంటికీ అందించేందుకు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని డిప్యూటీ సీఎం, ఎక్సైజ్‌శాఖ మంత్రి కె.నారాయణస్వామి పేర్కొన్నారు, బుధవారం పాలసముద్రంలో నిర్వహించిన వైయస్సార్ పెన్షన్ పెంపు కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మండలంలో నూతనంగా 92మందికి నూతన పింఛను మంజూరు అయిందని, వారికి కూడా రూ.2750లు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్ల లబ్ధిదారులకి ఆయన చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల శివప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు అన్‌బలగం, వైస్ఎంపీపీ శేఖర్‌యాదవ్, పుష్ప, మాజీ మండల అధ్యక్షురాలు ఇందిరమ్మ, కేశవరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపీడీవో విద్యావతి, తహశీల్దార్ బాబు, ఐకెబిఎ పిఎం ఫరీద్ మస్తాన్, ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్, మండలస్థాయి అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రామకుప్పం: వైసీపి మండల కన్వీనర్ విజలాపురం బబురెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విజలాపురం, ఉనిసిగానిపల్లి, కెంచన బల్ల,, సింగసముద్రం గ్రామ పంచాయతీలో నూతన పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసి నితిన్ రాఘవరెడ్డి, చంద్రారెడ్డి, ఎంపిడిఓ రాధాకష్ణ, సర్పంచులు, నేత్రావతి నాగిరెడ్డి, సుబ్రమణ్యం, విజయ కుమార్, చిన్నాతాయమ్మ జయప్ప, ఎంపిటిసిలు వెంకట్రామ గౌడు, సులోచన గుర్రప్ప, పెరితాయమ్మ శంకర్, చలపతి, అశ్వినీ గోవింద్, మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగరిలో మంత్రి రోజా

నగరి: జగనన్న ప్రభుత్వంలోనే ప్రతినెలా ఒకటవ తేదీనే తలుపు తట్టి పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కతిక వ్యవహారాల యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే.రోజా తెలిపారు. నగరిలో బుధవారం జరిగిన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. నగరి రూరల్ మండలం మండలంలో 5463 మందికి 1,46,73,000 రూపాయలు పెన్షన్‌లు ఇస్తుండగా, కొత్తగా 139మందికి 3,93,250 రూపాయలు పెన్షన్ల నిమిత్తం మంజూరు చేశారని చెప్పారు. మండలంలో ప్రస్తుతం మొత్తం 5602 మందికి 1,50,66,250 రూపాయలు అదేవిధంగా నగరి మున్సిపాలిటీ 7581 మందికి 2,10,04,750 రూపాయలు పెన్షన్‌లు ఇస్తుండగా, కొత్తగా 214 మందికి 60,10,00 రూపాయలు పెన్షన్ల నిమిత్తం మంజూరు చేశారని చెప్పారు. మండలంలో ప్రస్తుతం మొత్తం 7795 మందికి 2,16,05,750 రూపాయలు పంపిణి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నగరి మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, ఆర్డీఓ సుజన, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, వైస్‌చైర్మన్‌లు బాలన్, వెంకటరత్నం రెడ్డి, ఎంపీపీ భార్గవి భాస్కర్, వైస్ఎంపీపీలు. వెంకటలక్ష్మి, కన్నెప్పన్, తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్ మొత్తాన్ని పెంచి ఇస్తున్నామని, ఇదివరకు ఇస్తున్న పింఛన్ రూ.2,500కు రూ.250లు కలిపి మొత్తం రూ.2,750 పంపిణీ చేస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పింఛన్ వారోత్సవాల పురస్కరించుకొని బుధవారం సాయంత్రం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం 17,384మందికి రూ.4.88కోట్ల రూపాయల పెన్షన్లు అందిస్తున్నట్లు వివరించారు. నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో కొత్తగా 506మందికి పింఛన్లు మంజూరయ్యాయని, అర్హులైన వారు సరైన పత్రాలతో ఎప్పుడైనా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటి మేయర్ ఆర్.చంద్రశేఖర్, సహాయ కమిషనర్ గోవర్ధన్, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీఎంఎం గోపి, నగరపాలక అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు: మేయర్ అముద

అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని నగర మేయర్ ఎస్.అముద చెప్పారు. బుధవారం 39వ వార్డులో పెంచిన వైయస్సార్ సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి ముందుకే తెచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కార్యదర్శిలు పాల్గొన్నారు.

ఐరాల: మండలంలోని ఏంపైపల్లి పంచాయతీ కేంద్రంలోని సచివాలయంలో అర్హులకు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్‌రెడ్డి తెలియజేశారు. బుధవారం స్థానిక సర్పంచ్ జమున, నాయకులు మునుస్వామి రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ ప్రమీల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

బంగారుపాళ్యం: వయవృద్ధులను ఆదుకునేందుకే పింఛన్ పథకం పెంపొందిస్తున్నట్టు పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్.బాబు తెలిపారు. బుధవారం మండల కార్యాలయంలో మండలంలోని 11798 మందికి రూ.3,18,54,000ల చెక్కును అందించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పిటిసి సోమశేఖర్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలీశ్వర, ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



బంగారుపాళ్యంలో ఎమ్మెల్యే ఎంఎస్. బాబు

బంతిపూల సాగుతో రైతులకు ఊరట

ప్రజాశక్తి- గంగవరం: వ్యవసాయరంగంలో ఇటీవల కుదేలైన రైతులకు బంతిపూల సాగులో కొంత ఊరట లభిస్తోందని రైతు సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని నాలుగురోడ్ల కూడలి వద్ద తనకున్న ఎకరా భూమిలో బంతిపూలు సాగుచేయడంతో సకాలంలో వాటికి కావలసిన ఎరువులు, పురుగుల మందులు వాడడంతో పంట చాలా బాగా వచ్చిందని, ప్రస్తుతం సంక్రాంతి పండుగ దగ్గరగా ఉండటంతో బంతిపూలు కిలో రూ.50ల నుండి 70ల వరకు ధర పలుకుతోందని తెలిపారు. ఇప్పటికే పొలం నుండి రెండు టన్నుల పూలు అమ్మామని, ఇంకో 20రోజుల వరకు పంట ఉంటుందన్నారు. సంక్రాంతి దగ్గర పడటంతో ఇంకా ధరపెరిగే అవకాశాలున్నాయని ఎకరానికి రూ.50వేల వరకు ఖర్చు చేశానని అయితే ఈ సాగులో తప్పక తనకు ఊరట లభిస్తుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమతో పాటు బంతిపూలు సాగుచేసిన రైతులందరికీ ఊరట లభిస్తుందన్నారు. ప్రస్తుతం పడమట పంచాయతీలైన కీలపల్లి, బాలేపల్లి, గంద్రాజుపల్లి, ఉప్పరపల్లి పసుపత్తూరు, గుండిగల్లు ప్రాంతాలలో ఎక్కువమంది రైతులు ఈ పంటను పండించాలన్నారు.

6న జాబ్ మేళా

ప్రజాశక్తి-పలమనేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగ కల్పన మరియు వ్యవస్థాపక అభివద్ధి సంస్థ, జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో పలమనేరులోని శ్రీవర్ర చెన్నారెడ్డి డిగ్రీ కాలేజీలో శుక్రవారం 6వ తేదీన జరిగే జాబ్‌మేళాను నిరుద్యోగులు, యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఏ పథక సంచాలకులు డిఎంకె తులసి ఓప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జాబ్ మేళా నిర్వహించబడునని, ఈ జాబ్‌మేళాకు 14బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయని, 1500 ఖాళీపోస్టులు భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించబడినని తెలిపారు. ఈ జాబ్‌మేళాలో అర్హత సాధించిన యువతీయువకులకు నెలకు కనీస జీతం రూ.10వేలు నుండి 40 వేల వరకు వివిధ రకాల కంపెనీలలో ఉద్యోగ నియామకాలు ఉంటాయని తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యేవారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, సర్టిఫికెట్లు జిరాక్స్‌తో పాటు రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు వెంట తీసుకురావాలని కోరారు. వివరాలకు 76720 96930, 99635 61755, 95056 01887 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ప్రచార రథాన్ని అడ్డుకోవడం సమంజసం కాదు

పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం తుర్లపల్లి పంచాయతీ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇదేంకర్మ ఈరాష్ట్రానికి కార్యక్రమానికి పలమనేరు టిడిపి కార్యాలయం నుంచి బయలుదేరిన ప్రచారరథాన్ని పలమనేరు పోలీసులు పట్టణంలోని మధు కళాశాల వద్ద అడ్డుకోవడం సమంజసం కాదని టిడిపి నాయకులు నిరసన తెలిపారు. ఈవిషయం తెలుసుకున్న టిడిపి శ్రేణులు అక్కడికి చేరుకుని ప్రచార రథాన్ని పంపించాలని పోలీసులను విన్నవించారు. అయితే ప్రభుత్వం జారీ చేసిన కొత్త జీవోప్రకారం సభలో సమావేశాలతో పాటు ప్రచారాలకు అనుమతి లేదంటూ పోలీసులు నిరాకరించారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. అనంతరం టిడిపి శ్రేణులు మదనపల్లి రహదారిపై కూర్చుని తమ నిరసన తెలియజేశారు. అర్ధాంతరంగా చీకటి జీవోతో ఈప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తోందని నాయకులు ఆరోపిస్తూ కుట్ర, గ్యాస్ నాగరాజులు ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజాపీర్, సోమశేఖర్ గౌడ్, లోకేష్ ఆచారి, శ్రీనివాసులు, రవి, గిరిధర గోపాల్, వెంకట రమణ, బాబాజాన్, నదీం, మురళి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి - పెద్దపంజాణి: రాష్ట్రంలో అభివృద్ధి ప్రజా సంక్షేమం టిడిపి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే సాధ్యమని మండల టిడిపి నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని తుర్లపల్లి పంచాయతీలో ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొని అభివృద్ధి సంక్షేమానికి టిడిపిని ఆదరించాలని కోరారు. ఈసందర్భంగా టిడిపి అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చెప్పుకొని వైసిపి ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచేలా నిత్యావసర వస్తువుల ధరలను పెంచిందని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపి ప్రభుత్వం రావాలని చంద్రబాబు నాయుడు సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని టిడిపి నాయకులు పగడాల ప్రవీణ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటీసీ కళావతి సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్ నాయుడు, తుర్లపల్లి బాలాజీ, చలపతి, నాగిరెడ్డి పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.30 లక్షలతో కాలువ నిర్మాణ పనులు

ప్రజాశక్తి- రొంపిచెర్ల: రొంపిచెర్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట రూ.30లక్షలతో మురుగు నీటి కాలువలను నిర్మిస్తున్నట్లు ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట మురుగునీటి కాలువ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు నీరు తహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్లాయని, దీంతో బీసీ హాస్టల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు మురుగునీటి కాలువలలో పాటు, రెండు కల్వర్టర్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రూ.30లక్షలు జెడ్పీ నిధులను మంజూరు చేయించారని, వెంటనే పనులను చేపట్టామని ఎంపీపీ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలను అధునాతనంగా తయారు చేస్తున్నామని, అలాగే తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ మురాషావలి, వైస్ఎంపీపీ విజయశేఖర్, డీటీ వెంకట రమణరెడ్డి, మండల సర్వేయర్ సులోచన, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, వైఎస్సార్సీపీ నాయకులు కమలాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా మెలగాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను మరింత పారదర్శకంగా వేగవంతంగా పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం (జేకేస) కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అప్‌లోడ్ చేయాలనీ కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌ను జెసి ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌లతో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు ఇతర అధికారులతో నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి సమస్యతోనైనా కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుడు పట్ల మర్యాదతో మెలిగి వారి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సచివాలయం స్థాయి నుంచి అభ్యర్థనలను అప్లోడ్ చేయాలని ఎప్పటికప్పుడు ఆయా శాఖలవారు పరిశీలించి సమస్యలను పరిష్కరించుకోవాలని దీనికి ఒక ప్రత్యేక బందం ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఈ కార్యాచరణ కోసం ప్రత్యేకంగా ఆడిట్ బందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వివిధ స్థాయిలలో పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రస్తావించారు. రాబోయే సంక్రాంతి నుంచి పిటిషనర్లు 1902 ద్వారా రికార్డు చేసుకోవచ్చని, ఇది సీఎంఓ కార్యాలయం ఆధ్వర్యంలో పనిచేస్తుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఈ సేవ సర్వీసుల కోసం ఆడిట్ బందం జెడ్పి సీఈఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈబందం సీఎంవో కార్యాలయ పర్యవేక్షణలో పనిచేయడం జరుగుతుందని తెలిపారు. స్పందన కార్యక్రమం నిర్వహణలో ఎటువంటి మినహాయింపు ఉండదని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున అందరూ అదేవిధంగా భావించాల్సి ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఆధార్ లింకేజ్ కార్యక్రమం ఇప్పటివరకు 85శాతం పూర్తి అయిందని మిగతా అది సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 1200 ఎస్సీ హ్యాబిటేషన్లలో 387 హ్యాబిటేషన్లకు స్మశాన వాటికలు లేవని వెంటనే ఆ ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని తహశీల్దార్లను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, సిపిఓ ఉమాదేవి, డిసిఓ బ్రహ్మానందరెడ్డి, డిపిఓ లక్ష్మి, జేడి సిరికల్చర్ శోభారాణి, డిఆర్‌డిఎ పిడి తులసి, డ్వామా పిడి దుర భవాని, ఎస్ఈ ఎపిఎస్‌డిసిఎల్ శ్రీహరి, ఎస్ఈపిఆర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఈడీఎస్సీ రబ్బానీ బాషా, ఈడి బిసి కార్పొరేషన్ రాజ్యలక్ష్మి, ఎస్ఈ ఇరిగేషన్ విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి- పులిచెర్ల: పింఛన్ల పంపిణీ కార్యక్రమం జయప్రదం చేయాలని రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ తరిగొండ మురళీధర్, మండల ఎంపిపి దేశిరెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. భూగర్భ గనులు శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు 5వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటలకు జడ్పీబంగ్లా, కల్లూరులో వైఎస్సార్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ పరిశీలకులు జింకా చలపతి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, సింగిల్ విండో అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరుకావాలని కోరారు.

పరిశ్రమల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత

పుంగనూరు, పలమనేరుల మధ్య పారిశ్రామిక కారిడార్ : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు మంచి వాతావరణం ఉందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. బుధవారం కలెక్టర్ జడ్ఎంఎపిఐఐసి సోని సూహాన, జిఎండిఐసి చంద్రశేఖర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు మంచి వాతావరణం ఉందని, అందరూ కలసి పరిశ్రమలను నెలకొల్పేలా చూడాలని పలువురు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని వారికి అన్నివిధాలా సహకరించాలన్నారు. ప్రధానంగా పుంగనూరు, పలమనేరు, చిత్తూరుల మధ్య పరిశ్రమలను ఏర్పాటు చేయాలని పలువురు ముందుకు వస్తున్నారని వారికి అన్నివిధాలా సహకరించాలని అన్నారు. పలమనేరు, పుంగనూరుల మధ్య పారిశ్రామికవాడ ఏర్పాటుకు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా చిత్తూరు సమీపంలో ఆరు లైన్ల రహదారి, తచ్చురూ రహదారి, బెంగళూరు, చెన్నై ఎక్స్ప్రెస్ హైవే అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. చెన్నై, బెంగళూరుకు రోడ్డు కనెక్టివిటీ బాగుంటుందని, పరిశ్రమలకు స్వర్గధామం అవుతుందన్నారు. అదేవిధంగా వివిధ అంతర్జాతీయ విమానాశ్రయాలు దగ్గరలో వుంటాయని, నౌకాశ్రయాలు కూడా అందుబాటులో ఉంటాయని పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అభివద్ధితో పాటు పలువురికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఆవిధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ఈసందర్భంగా పుంగనూరు సమీపంలో ఏర్పాటు చేయాలని భావించిన జబ్బల శ్రీనివాసులుకు సంబంధించి గాయత్రి సిలిండర్స్‌కు అనుమతులు వేగవంతం చేసి పూర్తిచేయాలని జడ్ఎంతో అన్నారు.

పరిశ్రమల ఏర్పాటు పై అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి- పులిచెర్ల: నాటుసారా, అక్రమ మద్యం రవాణా, అమ్మకాల నిరోధానికి ఏర్పాటైన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) పులిచెర్ల మండల కేంద్రంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌ను బుధవారం ఎస్ఈబీ అసిస్టెంట్ కమీషనర్ మధుమోహన్ రావు, ఎస్ఈబీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ నాయుడు స్థానిక సర్పంచ్ రాణెమ్మ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుమోహన్ రావు, చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ నాటుసారా, అక్రమ మద్యం, అక్రమ ఇసుక రవాణా, గంజాయి, మాదకద్రవ్యాల రవాణాపై ఎస్ఈబీ ఉక్కుపాదం మోపుతుందన్నారు. మద్యం, ఇసుక, మట్టి, మైనింగ్ అక్రమాలను అరికట్టేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. పులిచెర్ల మండల కేంద్రంలో ప్రారంభించిన ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో రొంపిచెర్ల, పులిచెర్ల, సదుం మండలాలు వస్తాయన్నారు. ఈ మూడు మండలాల్లో అక్రమ సారా, మద్యం, మైనింగ్, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు ఎస్ఈబీ దష్టి సారిస్తుందని తెలిపారు. సర్పంచ్ రాణెమ్మ, ఎస్ఈబీ సిఐ శ్రీరాములు, ఎస్ఈబీ ఎస్సై మస్తాన్‌వల్లి, పోలీసులు సుధాకర్, మధు పాల్గొన్నారు.

చీకటి జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి- పలమనేరు: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా హక్కులను హరించే జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం వేలాయుధం డిమాండ్ చేశారు. బుధవారం పలమనేరు పట్టణంలో గల మానవహక్కుల కార్యాలయంలో రవికుమార్ అధ్యక్షతన జీవో నెంబర్ ఒకటి పైన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పోరాటాల ద్వారా సాధించుకున్న పౌరహక్కులు, భావప్రకటన స్వేచ్ఛను హరించడానికి తీసుకొచ్చిన జీవో వలన ప్రజాతంత్రవాదులు, అభ్యుదయవాదులు, ప్రజలు, ప్రతిపక్షాలు గొంతు నొక్కడమేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించడానికి ప్రజలు, కార్మికులు, రైతులు, తమ కోరికలు, హక్కులకోసం ఆందోళన చేయకుండా ప్రభుత్వం పోలీస్ యంత్రాంగంతో అణచివేసే ధోరణిని అవలంభిస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో రత్నప్ప, నాగరాజా, నందిని, మనీ పాల్గొన్నారు.

చీకటి జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి

: మద్దెల సుబ్రహ్మణ్యం

వైఎస్ఆర్సిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సభలు, సమావేశాలు పెట్టకూడదు, మీటింగ్లో పెట్టకూడదని విడుదల చేసిన జీవోను వెంటనే ఉపసంహరించకపోతే 2024లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని సిపిఐ పలమనేరు నియోజకవర్గ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం, పలమనేరు పట్టణ సిపిఐ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబులు ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు.

గంగాధరనెల్లూరు: రోడ్ షోలు, బహిరంగ సభలు, నిరసనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలంటూ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మూడు రోడ్ల కూడలిలో టిడిపి శ్రేణులు నిరసన తెలిపాయి. మాజీ సీఎం చంద్రబాబునాయుడు పర్యటనలకు రాష్ట్రవ్యాప్తంగా స్పందన భారీగా రావడంతో సీఎం జగన్మోహన్ రెడ్డి జీవో నెంబర్ ఒకటిని తీసుకువచ్చారని మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్ అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, గోపాల్ రెడ్డి, కోదండరెడ్డి, శరవణ కుమార్, జ్యోతిశ్వర్ రెడ్డి, గణేష్‌రెడ్డి, బుజ్జిబాబు ప్రకాష్, జాన్ పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరులో..

ప్రతి గడపకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి- వీకోట: రాష్ట్రంలోని ప్రతి గడపకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన వికోటలోని భారత్ నగర్ సచివాలయ పరిధిలో వారు విస్తతంగా పర్యటించారు. ఈసందర్భంగా వారు ప్రజలతో వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వపరంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు విడతల వారి వివిధ రకాల పింఛన్లు పెంచడం జరిగిందని తెలిపారు. పార్టీలకతీతంగా నవరత్నాలు అమలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. ప్రజల నుండి అందిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వీరివెంట ఎంపీపీ యువరాజ్, వైస్ఎంపీపీ తమిమ్ ఖాన్, రాష్ట్ర వైసిపి కార్యదర్శి పిఎన్ నాగరాజు, వికోట ఉపసర్పంచ్ అక్మాల్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి- వి.కోట: మండల కేంద్రమైన వీకోటలో గల లయన్స్ క్లబ్ సేవలు హర్షనీయమని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. స్థానిక పంచాయతీరాజ్ అతిధి భవనం ప్రాంగణంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వి.కోట పట్టణంలో 35మంది సభ్యులతో 2020 సంవత్సరం అక్టోబర్ మాసంలో పునఃప్రారంభమై నేడు వంద మందితో లయన్స్ క్లబ్ ఆఫ్ వెంకటగిరికోట గ్రేటర్ ప్రజాసేవకు మేముసైతం అంటూ వివిధ సేవాకార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. మండలానికి చెందిన నిరుపేదలకు శాసనసభ్యులు ఎన్.వెంకటే గౌడ చేతులమీదుగా 300 దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎంసి.సురేంద్ర గౌడు మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెలా 5వతేదీ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు పాలు, బ్రెడ్, అల్పాహారం, ఫ్రూట్స్ పంపిణీ, క్లబ్‌సభ్యుల పుట్టినరోజుల సందర్భంగా కేజీఎఫ్ బస్టాండ్ వద్ద అన్నదానం, ప్రతినెలా 25వతేదీ మండలంలో మెగా హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ తమీంఖాన్, నాగభూషణం, క్లబ్ కార్యదర్శి తుకారాం, కోశాధికారి శ్రీనివాసులు, ట్రస్ట్‌ఛైర్మన్ నాగరాజేంద్ర, ఎంఈఓ చంద్రశేఖర్, బాలగురునాథ్, గోపిరెడ్డి, సాదత్, కష్ణమూర్తి, లయన్స్ క్లబ్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

నాగరత్నకు సావిత్రిబాయి పూలే ఎక్సెలెన్సీ అవార్డు

ప్రజాశక్తి- యాదమరి: మండలంలోని కె.గొల్లపల్లె ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీషు టీచర్ కెఆర్.నాగరత్న సావిత్రి బాయి పూలే ఎక్సలెన్సీ అవార్డు- 2023 పొందారు. మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా టీచర్స్‌డేను తిరుపతిలో మహత్మ జ్యోతిరావు పూలే పౌండేషన్ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరత్నకు తెలంగాణ గవర్నర్ తమిళసై అవార్డు ప్రధానం చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర నాలుమూలల నుంచి వచ్చిన 80 మందికి అవార్డులు అందజేశారు. ఉపాధ్యాయని నాగరత్నకు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కనకాచారి జిల్లా వైస్ ప్రెసిడెంట్ హిమబిందు, జిల్లా కార్యదర్శి షహనాజ్, షకీల్ అహ్మద్, శివప్రసాద్, సురేష్ రెడ్డి, విశ్వనాథ్, భాస్కర్ రెడ్డి, కాంచన, త్రివేణి జమున రాణి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేకస్థానం

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంగల్ రాజు

ప్రజాశక్తి- కార్వేటినగరం: గురువులకు సమాజంలో ప్రత్యేకస్థానం ఉంటుందని జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ఇన్చార్జి ప్రిన్సిపాల్ చంగల్‌రాజు అన్నారు. బుధవారం డైట్లో ఫ్రెషర్స్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సమాజంలో ఎప్పటికి గుర్తింపు ఉంటుందని, అలాంటి వత్తిని ఎంచుకోవడం తమ అదష్టమన్నారు. ఎందరో శిక్షణ పొంది ఉన్నతస్థాయికి చేరుకున్న డైట్లో విద్యాభ్యాశాలు చేయడం ఓ వరంగా భావించాలని సూచించారు. నేడు ఛాత్రోపాధ్యాయులు చేరిన వారు ఉపాధ్యాయులు ఎదగడానికి కషిచేయాలని పిలుపునిచ్చారు. పలు పోటీల్లో ప్రతిభచూపిన ఛాత్రోపాధ్యాలకు మెమోంటోలను అందించారు.

సంక్షిప్త వార్తలు

ఏపీటీఎఫ్ కేలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- యాదమరి: మండల్ రిసోర్స్ సెంటర్‌లో మండల విద్యాశాఖ అధికారిని రుక్మిణి చేతులమీదుగా ఏపీటీఎఫ్257 క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉన్నతికి, వారి శ్రేయస్సుకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు విజయ్ కుమార్, అధ్యక్షులు అమర్నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి జగ్గుమధు, రాష్ట్ర కౌన్సిలర్ శివశంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జగదీష్, గఫుర్, మహిళా కార్యదర్శి జీనత్‌బేగం, నాయకులు గునసేకరణ్, సురేష్ రెడ్డి, శివప్రసాద్, సుబ్రహ్మణ్యం, మునీర్, చంద్రమోహన్, సురేష్, నదియా పాల్గొన్నారు.

రాజగోపాల్ మృతి పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని వైఎస్సార్‌సీపీ కన్వీనర్, జెడ్‌పిటిసి సభ్యులు కేశవులు అన్న మాజీ సర్పంచ్ రాజగోపాల్ మృతి చెందారు. ఆయన మృతికి మండల ఎంపిపి మగసార్, రిపోర్టర్ శివకుమార్, సర్పంచ్ విజయ పూలమాల వేసి నివాళులర్పించారు. వీరి వెంట వైస్ ఎంపిపి నారాయణస్వామి, జయకుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటిన వాలంటీర్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: లక్కనపల్లి పంచాయతీ పరిధిలోని చిన్నపురం గ్రామంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న విజయనిర్మల మానవత్వం చాటుకున్నారు. బుధవారం గ్రామంలో పింఛన్ పంపిణీ చేస్తుండగా ఆంజనేయరెడ్డి అనారోగ్యంతో పిఎస్ కుప్పంలో ఉన్నట్లు తెలుసుకున్న ఆమె వెంటనే స్పందించి సొంత ఖర్చులతో పిఈఎస్ కుప్పం హాస్పిటల్‌కి వెళ్లి చికిత్స పొందుతున్న ఆంజనేయరెడ్డికి పింఛన్ అందజేశారు. వాలంటీరుకు వారి కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

ప్రత్యేక ప్రతిభావంతులను గుర్తించాలి

ప్రధానోపాధ్యాయులు రాజేంద్రన్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ప్రత్యేక ప్రతిభావంతులను గుర్తించాలని ప్రధానోపాధ్యాయులు రాజేంద్రన్ అన్నారు. బుధవారం బ్రెయిన్ లిపి దినోత్సవం కార్యక్రమం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అభివద్ధికి అంగవైకల్యం అడ్డుకాదని, వీరు కూడా ఎన్నో విజయాలు సాధిస్తారని దీనికి ఉదాహరణ భవిత కేంద్రంలో విద్యనభ్యసించిన రేవతి డిగ్రీ పూర్తి చేసి బిఎడ్ చేయడమే అన్నారు. భవిత కేంద్రంలో వివిధ రకాల విద్యార్థులకు విద్యనభ్యసించేందుకు భవిత కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో సాహితీ ఉపాధ్యాయులు హిమబిందు, వీరయ్య, సిఆర్పిలు సుశీల, విలువనాథ్, హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి వైద్యాధికారిగా డాక్టర్ అనిల్ కుమార్

ప్రజాశక్తి- యాదమరి: యాదమరి వైద్యాధికారిగా డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ వైద్యాధికారిణిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎన్.జ్యోతి గత నెలలో ఆకస్మికంగా మతిచెందారు. దీంతో యాదమరిలో వైద్యాధికారి పోస్ట్ ఖాళీ ఏర్పడింది. ఖాళీని భర్తీకి గాను జరిగిన కౌన్సిలింగ్లో డాక్టర్ బి.అనిల్ కుమార్ నాయక్ యాదమరిని ఎంచుకొని బుధవారం ఇక్కడ విధుల్లో చేరారు. గతంలో డాక్టర్ బి.అనిల్ కుమార్ నాయక్ ఎస్ఆర్.పురం, ఆరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులుగా పనిచేశారు. ప్రస్తుతం చిత్తూరు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ కౌన్సిలింగ్లో యాదమరికి వైద్యాధికారిగా నియమితులయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఆయన యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఇక్కడ పనిచేస్తున్న మరో వైద్యాధికారిని డాక్టర్ సురేఖ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణలు డాక్టర్ అనిల్ కుమార్ స్వాగతం పలికారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్ చోరీ

ప్రజాశక్తి- పులిచెర్ల: కల్లూరు ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని పీలేరు జాతీయ రహదారికి సమీపంలో ఉన్న వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను యంత్రంతో కట్‌చేసిన గుర్తు తెలియని దుండగులు అందులోని సుమారు 50లీటర్ల ఆయిల్‌ను చోరీ చేసినట్లు కల్లూరు ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ పురుషోత్తంకు బుధవారం రైతు మునస్వామిరెడ్డి ఫిర్యాదు చేశారు. కల్లూరు నుండి పీలేరుకు వెళ్లే మార్గంలోని పేపర్ ఫ్యాక్టరీ సమీపంలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది.పది రోజుల క్రితం గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు చేరుకొని ట్రాన్స్‌ఫార్మర్‌ను రెండు చోట్ల యంత్రంతో కట్‌చేసి ఆయిల్ తొలగించి తీసుకెళ్లారు. ఇటీవల వర్షాలు పడటం, బోరునీళ్లు అవసరం లేకపోవడంతో విద్యుత్ సరఫరాపై రైతుదష్టి సారించలేదు. బుధవారం రైతు మునస్వామిరెడ్డి తన మామిడి తోటలోని బోరు మోటారును వదిలేందుకు వెళ్లగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి చూశాడు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు ఆయిల్‌ను అపహరించినట్లు గుర్తించిన రైతు సంబంధిత ఏఈ పురుషోత్తంకు ఫిర్యాదు చేశారు.

పాఠశాలలో జెడ్‌పి సీఈఓ తనిఖీలు

ప్రజాశక్తి- సోమల: మండలంలోని నంజంపేట ఉన్నత పాఠశాలను జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తయారీ విధానాన్ని నాణ్యతను ఆయన పరిశీలించారు. నాడు- నేడు పనులను జరుగుతున్న తీరును ఆయన పరిశీలించి పలు సూచనలను అందజేశారు. తరగతి గదులలోకి విద్యార్థుల పరీక్షవిధానాన్ని ఎలా రాస్తున్నారన్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.